


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 23, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# దేశవ్యాప్తంగా కులగణన చేస్తాం...

## అదే రాహుల్ గాంధీ లక్ష్యం..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- తొలి అడుగుగా తెలంగాణ నుంచే ప్రారంభించాం
- ఆ ఘనత నాకు దక్కడం అదృష్టం
- మా బిసి లెక్కలన్నీ పక్కా
- కెసిఆర్‌వి అన్నీ దొంగ లెక్కలే
- రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్,బీజేపీల విమర్శలు
- బిసి నేతల సమావేశంలో రేవంత్ రెడ్డి ఉద్ఘాటన

అక్షర విజేత, హైదరాబాద్:

కులగణన విషయంలో ఎంతో మంది రాష్ట్రానికి సీఎంలుగా పనిచేసినా ఎవరికీ రాని అవకాశం తనకు వచ్చిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ మోడల్‌ను దేశం మొత్తం అమలు చేయాలనే కార్యాచరణను రాహుల్ గాంధీ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రజాభవన్ లో ఇవాళ జరిగిన బిసి నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందుకే బీజేపీ నేతలు కులగణనను తప్పుబడుతున్నారన్నారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీసీలదేనని.. అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని తెలిపారు.

-మిగతా2లో



# సర్వే పకడ్బందీగా చేశాం


- ఎవరికి సందేహం అవసరం లేదు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- బీసీ కులగణన, 42శాతం
- సర్వే మనకు టార్చ్ లాంటిది



# ప్రధాని మోడీ 2వ ముఖ్య కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్

అక్షర విజేత, హైదరాబాద్:

గతేడాది డిసెంబరులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్ కు కీలకపదవి లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారి శక్తికాంత దాస్ ను ప్రధాని నరేంద్ర మోడీ 2వ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టర్మ్ లో మోడీ ప్రధాని పదవిలో ఎంతకాలం కొనసాగితే, శక్తికాంత దాస్ కూడా అంత కాలం పాటు ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగుతారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన పదవీకాలంపై ఇదే నిబంధన వర్తిస్తుంది. శక్తికాంత దాస్ తాజా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఆయన నియామకం అధికారికంగా పరిగణనలోకి వస్తుంది.



# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో అపశ్రుతి



- టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది
- సహాయ కార్యక్రమాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- మూడు మీటర్ల మేరకు కుంగిన టన్నెల్
- ఆ మేర కుప్పకూలిన పైకప్పు
- ప్రమాదంలో13 తీవ్ర గాయాలు
- సొరంగంలో చిక్కుకున్న మరో ఎనిమంది కార్మికులు
- ప్రమాద సమయంలో లోపల 50 మంది

వివరాలు 2లో..

# ఉత్త రంకెలు మానండి

- రేవంత్‌కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హితవు
- ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్
- భట్టికి కెటిఆర్ థ్యాంక్స్..
- కెసిఆర్‌ను విమర్శించడం మానకుంటే
- రేవంత్ రెడ్డి చేతకానితనంతోనే నీళ్ల కరవు
- కొదండరెడ్డిపై కేటీఆర్ ఫైర్

వివరాలు 2లో..



# బిసి రిజర్వేషన్ పెంపుపై ప్రధాని మోదీని కలుస్తాం

- కులగణనలో దేశానికే దిక్సూచి
- తమిళనాడు తరహాలో షెడ్యూల్-9 పెట్టాలి
- మంత్రి మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని, తమిళనాడు తరహాలో షెడ్యూల్-9 పెట్టాలని కేంద్రాన్ని కోరతామని తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం అందిస్తారని అశిస్తున్నామని తెలిపారు.

-మిగతా2లో





# ఆ ఇద్దరు ఐపిఎస్‌లు రిలీవ్

## పెండింగ్ లో కరీంనగర్ సిపి

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తా, అభిషేక్ మహంతీలను రిలీవ్ చేయాలని కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ముగ్గురు అధికారులను వెంటనే ఆంధ్రాకు రిపోర్టు చేయాలని కేంద్ర హెూంశాఖ ఆదేశించింది.

ఈ నేపథ్యంలోనే రోడ్డు భద్రత డీజీగా కొనసాగుతున్న అంజనీకుమార్, పోలీస్ ట్రైనింగ్ డిజిగా

-మిగతా2లో

# కాంగ్రెస్ అసమర్థత వల్లే ఎస్ఎల్‌బీసీ ఘటన



## బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు

అక్షర విజేత, హైదరాబాద్:

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలడం కాంగ్రెస్ కమీషన్

-మిగతా2లో

# దేశవ్యాప్తంగా కులగణన చేస్తాం...

ఎన్నో జాగ్రత్తలు తీసుకుని శాస్త్రీయంగా కులగణ సర్వే నిర్వహించామని లెక్కలు తప్పు అని కొందరు విమర్శిస్తున్నారని.. ఎక్కడ తప్పు ఉందో బీఆర్ఎస్, బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. న్యాయపరంగా ఇబ్బందులు రావొద్దనే రెండోసారి కులగణన సర్వేకు అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

స్వాతంత్రం వచ్చాక ఇప్పటి వరకు బీసీల లెక్కలు ఎవరూ తీయలేదని గుర్తు చేశారు రేవంత్. రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాలు డిమాండ్ చేయకముందే రాహుల్ హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు సీఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసానికి తాను పూనుకున్నట్లుగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకలజనుల సర్వే పేరుతో కేసీఆర్ కాకి లెక్కలు చెప్పారని ఆ సర్వేలో తప్పులు ఉన్నాయి కాబట్టే లెక్కలు అధికారికంగా బయట పెట్టలేదని అన్నారు.

150ఇళ్లను క్లస్టర్‌గా తీసుకుని అత్యంత పకడ్బందీగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా సర్వే చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో తప్పులు ఎక్కడ ఉన్నాయో చూపించాలని సవాల్ విసిరారు. గణాంకాలు మా ఇష్టపూర్వకంగా తాము రాయలేదని.. ఇంటి యజమాని స్వయంగా చెప్పిన లెక్కలే మా సర్వేలో ఉన్నాయని స్పష్టం చేశారు.

తమ లెక్కలను తప్పని చెప్పే వాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని అన్నారు. పారదర్శకంగా సర్వే చేస్తే విపక్షాలు తప్పని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కామెంట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు వివరాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓసీల సంఖ్యను కేసీఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17శాతమే ఉన్నట్లుగా తేలిందన్నారు. ఇక్కడే తప్పు ఎవరు చేశారో తేటతెల్లం అవుతోందని సెటైర్లు వేశారు. గుజరాత్ లో ముస్లింలను బిసిలలో మోడీ కలిపారని అంటూ తమ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింలను బీసీల్లో కలిపితే బండి సంజయ్ ఎట్లా విమర్శిస్తారని ఫైర్ అయ్యారు.

# సర్వే పకడ్బందీగా చేశాం

**అక్షర విజేత, హైదరాబాద్:**

బిసి సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటి వాళ్ళు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భట్టి తో పాటు , పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చిస్తున్నారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఛాలెంజ్‌గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసిందని, ఎవరికి సందేహం అవసరం లేదన్నారు ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మనం ఇంత చేసినా కొందరు రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమాజం రాజకీయ ప్రేరేపితం కాబట్టి అంటుంటారని, బీఆర్ఎస్.. బీజేపీ బాగోలేదు అని చెప్పడంతో బీసీలకు లబ్ధి చేయొద్దు అని ఆలోచనతో.. అందుకే బాగోలేదు అంటున్నారన్నారు.

సర్వే మనకు టార్చ్ లాంటిది

ఇది మనకు టార్చ్ లాంటిదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దాన్ని అందుకుని ముందుకు పోవాలని, సీఎం రేవంత్‌నీ అభినందిస్తున్నామన్నారు. సామాజిక సర్వే చేస్తే వచ్చే ఇబ్బందులు ఉంటాయని, కానీ రేవంత్ రాహుల్ గాంధీ అజెండానే నా అజెండా అని చెప్పారన్నారు. చాలా స్పష్టంగా ఉన్నారు సీఎం అని, సామాజిక న్యాయం చేయడానికి అవకాశం వచ్చింది అని చెప్పారు . బీఆర్ఎస్. బీజేపీ కుట్ర చేస్తున్నాయని, బీసీలకు ఆ ఫలాలు అందొద్దు అని వారి ఆలోచన అని ఆయన విమర్శించారు. బీసీ లు చైతన్యవంతులుగా ఉంటే బిఆర్ఎస్ కి నష్టం జరుగుతుందని భయంతో ఉందని విమర్శించారు. అందుకే తప్పులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా సర్వే చేయాల్సి వస్తుంది అని బీజేపీ ఈ సర్వేను అడ్డుకుంటుందని వ్యాఖ్యానించారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో అపశ్రుతి

- 42మంది సురక్షితంగా బయటకు
- సహాయకకార్యక్రమాలకు ఎన్డీఆర్ఎఫ్ కు పిలుపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్
- సహాయక చర్యల్లో స్పీడ్ పెంచాలని ఆదేశం
- ఘటనా స్థలంలో మంత్రులు ఉత్తమ్, జూపల్లి



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ పనుల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు జరుగుతున్న ఈ సొరంగం మార్గంలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. శనివారం ఉదయం 8:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ ఎడమవైపు సొరంగం పనులు జరుగుతుండగా సుమారు 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు సొరంగం పనులు మొదలయ్యాయి. ఇంతలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టన్నల్ బోర్ మెషిన్‌తో పని జరుగుతున్నప్పుడు అక్కడ ఎనిమిది మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారంతా అక్కడే చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి వెల్లడించారు.. మరో మంత్రి జూపల్లితో కలిసి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్న ఆయన ప్రమాద వివరాలను వివరించారు..

10 రోజుల క్రితం అమర్చిన టన్నెల్ రింగ్స్ నుంచి నీరు రావడంతో ప్రమాదం సంభవించిందన్నారు.. ఇసుక కరిగి పని జరుగుతున్న రింగ్ పైన మూడు మీటర్ల మేర మట్టి పెళ్లలు విరిగిపడ్డాయన్నారు. ఆ సమయంలో అక్కడ విధులలో ఉన్న ఎనిమిది మంది అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు..ప్రమాదం జరిగిన సమయంలో టన్నెల్ లో మొత్తం 50 మంది విధులలో ఉండగా, వారిలో సగం మందికి పైగా బయటకు వచ్చేయగా, మరో 17 మందిని ఫైర్ సిబ్బంది, పోలీస్ లు బయటకు తీసుకొచ్చారని చెప్పారు.. ప్రమాదం 14 కిలో మీటర్ల లోపల జరగడంతో అక్కడకు సహాయ బృందాలు వెళ్లడం కష్ట సాధ్యంగా మారిందని ఉత్తమ్ చెప్పారు..

ప్రధానంగా మట్టి పెళ్లలు రిగ్ పై పడటంతో అది కదలి అవకాశం లేకపోయిందన్నారు. దీనితో సహాయ కార్యక్రమాల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కోసం కేంద్రాన్ని అభ్యర్థించామన్నారు.. ఇదే సమయంలో స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా తక్షణం సహాయ కార్యక్రమాల కోసం సంఘటనా స్థలానికి వెళ్లవలసిందిగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఆదేశించారు.. దీంతో మూడు బృందాలు అక్కడికి బయలుదేరాయి . విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం అక్కడికి మరికొద్ది సేపట్లో అక్కడికి చేరుకోవచ్చని మంత్రి చెప్పారు. .. ఈ రాత్రికి లోపల చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు

**ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది..**

టన్నెల్ ప్రమాద సమయంలో 50 మందికి పైగా కార్మికులు వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్నారు. భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల పనిచేస్తున్న కార్మికులు అప్రమత్తమై బయటకు పరిగెత్తారు. ఇప్పటి దాకా 42మంది కార్మికులను టన్నెల్ నుంచి సురక్షింతంగా బయటకు తీసుకొచ్చారు.. ఇక.. సొరంగంలో ఎనిమిది రు కార్మికులు చిక్కుకున్నారు. వారిని తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, ఈ టన్నెల్ పనులను జేపీ కాంట్రాక్టర్ సంస్థ నిర్వహిస్తోంది. సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలను అధికారికంగా ప్రభుత్వం ప్రకటించింది. గుర్జిత్ సింగ్ (పంజాబ్), సన్నీత్ సింగ్ (జమ్మూ కశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన్ (యూపీ), సందీప్ (జార?ండ్), సంతోష్ (జార?ండ్), జట్కా హిరాన్ (జార?ండ్). అంజూ సాహు(జార?ండ్)

**సంఘటనా స్థలానికి మంత్రుల రాక..**

ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి వచ్చారు. నాగర్ కర్నూలులో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ప్రమాద స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు.. నాగర్ కర్నూలు కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్, ఇతర ఉన్నతాధికారులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. స్వయంగా సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు.

**సహాయ కార్యక్రమాలను హైదరాబాద్ నుంచి పర్యవేక్షిస్తున్న సిఎం రేవంత్**

%ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. లోపల చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చి వారికి అత్యవసరవైద్యం అందించాని కోరారు.. అవసరమైతే గాయపడిన కార్మికులను హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించాలని సూచించారు.. కాగా, అక్కడి పరిస్థితిని రేవంత్ ఎప్పటికప్పుడు హైదరాబాద్ ఉంచి సమీక్షిస్తున్నారు..



# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్బంగా ఫ్లాంగ్ మార్చ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా, నగరంలో మత సామరస్యం కాపాడటానికి, రాజా వెంకటరెడ్డి ఏసీపీ నిజామాబాద్ ఆధ్వర్యంలో సిఐపి సౌత్ రూరల్ సురేష్, టౌన్ 5 ఎస్సై గంగాధర్, టౌన్ 6 ఎస్సై వెంకటరావు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, స్పెషల్ పార్టీ, సివిల్ ఫోర్స్ దాదాపు 100 మంది పోలీస్ సిబ్బంది కలిసి శనివారం ఫ్లాగ్ మార్చ్ టౌన్ 5 ఏరియా నందు నిర్వహించినారు.





# ఉత్త రంకెలు మానండి

**అక్షర విజేత, హైదరాబాద్:**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితవు పలికారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. తెలంగాణ భవన్ లో ఆయన నేడు మ మీడియాతో మాట్లాడుతూ, పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు.

భట్టికి కెటిఆర్ థ్యాంక్స్..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. ఆర్థిక విషయాలలో పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. వాస్తవాలన రేవంత్ ఇప్పటికే గ్రహించకుండా అబద్దాలతోనే యావత్ తెలంగాణను బద్నామ్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ దివాలా తీసిందని గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు.

కెసిఆర్‌ను విమర్శించడం మానకుంటే

సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర?పు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేతకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు.

బండిపై ఫైర్..

కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్‌లు ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేతకానితనంతోనే నీళ్ల కరవు

నీళ్లు ఉంటేనే పంటలు వేసుకోండన్న రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి వ్యాఖ్యలకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. ముందుచూపు లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల వచ్చిన కరవు.. అసమర్థ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన కరవు అంటూ ఎక్స్ వేదికగా చురకలు అంటించారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఏడాదికాలంగా ఎండబెట్టి, రిజర్వాయర్లు పండబెట్టడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు అడుగంటిపోయాయన్నది వాస్తవం అన్నారు. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ గా ఉంటూ ఉన్న వాస్తవాలు చెప్పాల్సింది పోయి.. వాటిని కప్పిపుచ్చి ఫిబ్రవరిలోనే ఎండలు ముదరడం వల్ల భూగర్భజలాలు పడిపోయాయనడం దారుణం అంటూ కొదండరెడ్డి పై ఫైర్ అయ్యారు కేటీఆర్

# బిసి రిజర్వేషన్ పెంపుపై ప్రధాని మోదీని కలుస్తాం

హైదరాబాద్‌లో నేడు జరుగుతున్న బిసి నేతల సమావేశానికి వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ బీజేపీ నేతలు కూడా బీసీల ప్రయోజనాలను గుర్తించి రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9% మంది పాల్గొన్నారని, కేవలం 3.1% మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**కులగణనలో దేశానికే దిక్సూచి**

%తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేపట్టి దేశానికి దిక్సూచిగా నిలిచిందని పొన్నం ప్రభాకర్ గర్వంగా ప్రకటించారు. కులగణన సర్వేపై అనవసర విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు కూడా ప్రజల ప్రయోజనాలను గుర్తించి ఇందులో పాల్గొనాలని సూచించారు. ఈ గణన వల్ల బీసీల అసలైన జనాభా గణనలోకి వచ్చి, వారికి న్యాయం జరిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనడం వలన బీసీ జనాభా గణనకు సరైన దిశలో ఆందోళనలు నడిపించవచ్చని, బీసీల హక్కుల కోసం పోరాడే వారు తప్పకుండా ఇందులో పాల్గొనాలని మంత్రి అన్నారు. అయితే, ఈ సర్వేను అర్థం చేసుకోకుండా, రాజకీయ కారణాలతో విమర్శలు చేయడం సరైన ధోరణి కాదని చెప్పారు. తెలంగాణ బీసీలకు సముచిత హక్కులు, సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుతో పాటు, సర్వే ద్వారా వారికున్న పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకొని, భవిష్యత్తులో మరింత ప్రాధాన్యతనిచ్చే విధంగా ప్రభుత్వ విధానాలను రూపొందిస్తామని తెలిపారు

# కాంగ్రెస్ అసమర్థత వల్లే ఎస్ఎల్‌బీసీ ఘటన

ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఎక్స్ వేదికగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ అసమర్థతకు, చేతగానితనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదేనని ఎద్దేవా చేశారు. వరుస ఘటనలు కాంగ్రెస్ కమీషన్ సర్కార్ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.

# ఆ ఇద్దరు ఐపిఎస్ లు రిలీవ్

ఉన్న మరో ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్తాలను తెలంగాణ ప్రభుత్వం నేడు రిలీవ్ చేసింది..

ఈ ఇద్దరు అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎపిలో రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించింది.. ఇక ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అభిషేక్ మహంతిని రిలీవ్ అంశాన్ని పెండింగ్ లో ఉంచింది.. ప్రస్తుతం ఆ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా కోడ్ అమలవుతున్నది.. దీంతో ఆయన రిలీవ్ విషయంలో ఎన్నికల సంఘానికి లేఖ రాసింది.. అక్కడి నుంచి సమాధానం వచ్చిన తర్వాత అభిషేక్ రిలీవ్ పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది..

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## ప్రభుత్వ చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ డిమాండ్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్



అక్షర విజేత నారాయణపేట/మరికల్

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని దాదాపు 35 ఎకరాల వరకు చెరువు కలదు అన్నారు. మరికల్ గ్రామంలోని కనకల చెరువు తోపాటు తోలబండ సర్వే నంబర్లు 757, 212,215, సర్వే నంబర్లో గల కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టి భూములను వారి వారి పేర్ల మీద కబ్జా చేసుకొని నాలా అనుమతులు కూడా తీసుకోవడం జరిగిందన్నారు.కావున ఇట్టి విషయంపై ఎమ్మార్వో ఇరిగేషన్ శాఖ అధికారులు సీసీ ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇట్టి భూములపై పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కోరుతున్నాం. ఇట్టి భూములలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమంగా ఇండ్లను నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై అధికారులపై చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు చేయాలని కోరుతున్నాం. కబ్జా చేసిన వారిపై ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాం

## మంత్రి పదవి ముఖ్యం కాదు ప్రజల కోసం కొట్లాడటమే తనకు ముఖ్యం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



అక్షరవిజేత, కరీంనగర్:

కాంగ్రెస్ కు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి లేరని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన ఆయన పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటుకు రూ 7వేలు ఇస్తోందని ఆరోపించారు డబ్బుల కోసమే ఎల్ఆర్ఎస్ పెట్టారన్నారు రేవంత్‌రెడ్డి ఎల్ఆర్ఎస్ డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో కాంగ్రెస్ చెప్పాలని డిమాండ్ చేశారు తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని ప్రజల కోసం కొట్లాడటమే తనకు ముఖ్యమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు కాగా తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల జరగబోతున్నాయి దీంతో కాంగ్రెస్ బీజేపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి ఈ సందర్భంగా మాటల తూటాల పేలుతున్నాయి కాంగ్రెస్ నేతలకు బీజేపీ లీడర్లు స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు కరీంనగర్‌లో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించిన బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులను మోసం చేస్తోందని ఆరోపించారు.

## దళిత వాడకు నీటి సరఫరా అందించాలి

ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేత
కెవిపిఎస్ మర్కూక్ మండల అధ్యక్షులు పోట్టోల్ల దాసు
అక్షర విజేత గజ్వేల్ :



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధి లోని ఎర్రవల్లి గ్రామంలో 8 వ వార్డు దళితవాడ కు నీటి సరఫరా అందించాలి అని కెవిపిఎస్ మర్కూక్ మండల అధ్యక్షులు పోట్టోల్ల దాసు ఎంపీడీవో అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు . అనంతరం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం పైపులైన్ డ్యామేజ్ అయింది అని అన్నారు. దాదాపు పది కుటుంబాలకు నీటి సరఫరా నిలిచిపోయింది పలుమార్లు అధికారులకు, పంచాయతీ కార్యదర్శి, మిషన్ భగీరథ అధికారులకు అనేక సార్లు విన్నపించిన ఫలితం లేదని అన్నారు. వచ్చేది ఎండాకాలము కావున దళితవాడకు నీటి సరఫరా అందించాలని ఎంపీడీఓని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డైరక్టర్ పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం...

విద్యుత్ ఏఈ యాసీన్..
అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:



పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని 33/11 కేవీ రామోజీ పల్లి, 33/11కేవీ బూరుగుపల్లిసబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో 10:00 నుండి 2:00 వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్, ముందస్తు విద్యుత్ సరఫరాలో అంతరాయం కాకుండా , పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలు సహకరించాలని

విద్యుత్ శాఖ ఏఈ యాసిన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తాం

- ఆలయ ధర్మకర్తల మండలికి నిరంతరం అండగా ఉంటా
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు
- రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు



అక్షరవిజేత, కరీంనగర్:

కరీంనగర్ లోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు ఇటీవల నూతనంగా నియామకమైన కరీంనగర్ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులు శనివారం కరీంనగర్లో వెలిచాల రాజేందర్ రావు ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారంతా రాజేందర్ రావుకు పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానించారు అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి రావాలని ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులు రాజేందర్ రావు ను ఆహ్వానించారు త్వరలోనే ఆలయానికి వస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని రాజేందర్ రావు చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచర్ల ప్రసాద్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముత్తోజు రాంకుమార్ సభ్యులు వెగ్గళం రామకృష్ణ ఎదులాపురం మహేష్ గోగులకొండ నరసింహ చారి వంగల నవీన్ కుమార్ గోగులకొండ కరుణాకర్ కట్ట జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదారతను చాటుకున్న మాజీ ఉప సర్పంచ్

- సొంత ఖర్చులతో పైప్ లైన్ నిర్మాణం
- కృతజ్ఞతలు తెలిపిన రైతులు





అక్షరవిజేత, మానకొండూర్:

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లో గత కొన్ని రోజులుగా రైతులు పడుతున్న సాగునీటి సమస్యపై గ్రామ మాజీ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ నాయకుడు బుడిగే పర్శరాములు గౌడ్ స్పందిచారు సాగునీటికై గత కొన్ని రోజులుగా బాదిత రైతులు పడుతున్న ఇబ్బందులకు తమ ప్రభుత్వం అదికారంలో లేకున్నా రాబోయే ఎండ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల కోరిక మేరకు డి4 కెనాల్ నుండి లోయకుంట చెరువుకు నీళ్ళను మళ్ళించేందుకు తన స్వంత ఖర్చుతో పైపులైను మార్గాన్ని ఏర్పాటు చేయించారు పైపు లైన్ వెళ్ళేందుకు మార్గానికై సంభందిత భూ యజమానులు పత్రి మల్లయ్య పత్రి యాదగిరి తో మాట్లాడి జేసిబి సహాయంతో పైపులైను నిర్మాణాన్ని పూర్తి చేయించి బాదిత రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించారు ఈ సందర్భంగా చెరువులోకి నీళ్ళు రావడంతో చెరువును నింపేందుకు పైపులైన్ మార్గాన్ని ఏర్పాటు చేయించి రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడంలో కృషి చేసిన మాజీ ఉప సర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ కు బాదిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో చెన్నాడి నరసింహ రెడ్డి పత్రి మల్లయ్య పత్రి యాదగిరి బోళ్ళ కనకయ్య బత్తిని ప్రశాంత్ పాశం సంపత్ గోస్కుల భూమయ్య ఇజ్జిగిరి హరీష్ బాదిత రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు

- పట్ట భద్రులు విజ్ఞతను ప్రదర్శించాలి
- మొదటి ప్రాథాన్యత ఓటు నరేందర్ రెడ్డికే వేయాలి
- ఇల్లంతకుంట మండల పార్టీ విస్తృతసమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





అక్షరవిజేత, మానకొండూర్:

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు జరుగుతుందని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో పార్టీ మండల అధ్యక్షుడు బి రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డిని గెలిపించు కోవాల్సిన చారిత్రక అవసరం పట్టభద్రులపై ఉందన్నారు పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సేవ చేసే గుణం పనులు చేసి పెట్టే సత్తా ఎవరికి ఉందో పట్టభద్రులు బేరీజు వేసుకోవాలని ఓటు వేసే విషయంలో విజ్ఞతను ప్రదర్శించాలని ఆయన పట్టభద్రులను కోరారు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నరేందర్ రెడ్డి అధ్యాపక వృత్తి చేపట్టి విద్యాసంస్థల అధిపతి వరకు ఎదిగారని ఎంతో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఫీజుల్లోనూ రాయితీ కల్పిస్తున్నారని అంతే కాకుండా తన విద్యాసంస్థల్లో 5వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు వృత్తి పట్ల నరేందర్ రెడ్డికి ఎంత అంకితభావం ఉందో పట్టభద్రుల సమస్యల పరిష్కరించే విషయంలోనూ అంతే నిబద్ధతను ప్రదర్శిస్తారన్నారు కులం మతం ముసుగులో పడి మోసపోవద్దని ఆయన పట్టభద్రులకు హితవు పలికారు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై ప్రత్యర్థి అభ్యర్థులు పనిగట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు రైతు రుణమాఫీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు స్థానికుడు మనకు అందు బాటులో ఉండే నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్ పసుల వెంకట్ ఎలగందుల ప్రసాద్ చిట్టి ఆనంద రెడ్డి కడగండ్ల తిరుపతి అంతగిరి బాల పోచయ్యతో పాటు పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు క్లష్టర్ బూత్ ఇంచార్జీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీశ్రీ సేవాలాల్ మహారాజు 286 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు బంజారా ఆరాధ్య దైవంగా కొలిచే సేవాలాల్ మహారాజు చరిత్ర రమణీయం సేవాలాల్ మహారాజ్ మూగజీవులను చంపదంటూ మత్తు పానీయాలను మరిచిపోవాలి అంటూ పోరాటం చేస్తూ నాడు బ్రిటిష్ ప్రభుత్వంలో బంజారా ప్రజలపై జరుగుతున్న అరాచకాలను ఎదిరిస్తూ బంజారా జాతిని చైతన్యం పరుస్తూ సన్మార్గంలో నడిపినటువంటి సేవాలాల్ మహారాజు, బంజారాలో హిందూ మతాన్ని పాటించాలని అన్యమతా ప్రచారంలో ఎల్లకుండా బంజారా జాతిని వెళ్ళలా కాపాడుతూ వచ్చారని అన్నారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 15వ తారీఖున సేవాలాల్ మహారాజ్ జయంతి అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మాజీ ఎంపీ రవీందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ప్రగతి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర సేవల సేన అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు రవి నాయక్, మాజీ కార్పొరేటర్లు కార్పొరేటర్లు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు బంజారా కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించిన కొర్ర రాములు నాయక్ సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్ కాంట్రాక్టర్ హర్య నాయక్

కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాయకులు అశోక్ నాయక్ గుడి పూజారి ఎస్పీ నాయక్ మహారాజ్ బంజారా దుర్గా దాస్ మహారాజ్, సేవ సంఘం కమిటీ సభ్యులు, బంజారా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అడిగిన వెంటనే బోరు మంజూరు చేసిన అసెంబ్లీ స్పీకర్

**అసెంబ్లీ స్పీకర్ కు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు**
**ధర్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బోడ అనిల్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో నీటి సమస్య ఉందని వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి తెలియజేసిన వెంటనే మా గ్రామానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బోరు ను మంజూరు చేశారని ధర్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బోడ అనిల్ అన్నారు. నీటి సమస్యను పరిష్కరించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు గ్రామం తరపున గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ గూడెం శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి జీవన్ కుమార్, ధారూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు సి కొండయ్య, గూడెం గోపాల్ రెడ్డి, ఎన్నెపల్లి లక్ష్మయ్య, వడ్డే గోవర్ధన్, చెన్నయ్య, మల్లేష్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలి

**హరికృష్ణను నమ్మడానికి బిసిలు అమాయకులు కాదు.**
**కోట్ల రూపాయలు సంపాదన కోసమే రాజకీయాల్లోకి వచ్చారు.**
**ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదు**
**ఎందుకు ప్రసన్నహరికృష్ణకు ఓట్లేసి గెలిపించాలి.**
**నేను కోచింగ్ ఇవ్వడం ద్వారానే ముప్పై వేల మంది విద్యార్థులకు**
**ఉద్యోగాలు వచ్చాయని చేప్పుకోవడం సిగ్గు చేటు**
**బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**అక్షర విజేత గజ్వేల్ :**

ప్రసన్న హరికృష్ణ విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయాడు కళాశాలకు ఎగనామం పేట్టి పుస్తకాలు రాసి కోట్లకు రూపాయలు గడించాడు అని

బిసి కుల సంఘాల ఐక్యవేదిక

రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.శనివారం రోజు గజ్వేల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టబద్రులు నియోజకవర్గ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని కోరడం జరిగింది.ప్రసన్న హరికృష్ణకు బిసిల మధ్యలో చీలికలకు ప్రయత్నం చేస్తున్నాడు.అయన మాత్రం బిజెపి పార్టీ కను సన్నలలో పనిచేస్తున్నాడు.హరికృష్ణ బిజెపితో జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.రాజకీయ ఓనమాలు నేర్చుకునే సమయంలోనే నాలుగు పార్టీల అఫిస్ ల గుమ్మం తొక్కడం సిగ్గుచేటు,మొదట కాంగ్రెస్,వారు టికెట్ నిరకరించాడంతో బిఆర్ఎస్ పార్టీ వైపు చూశాడు,అక్కడ కూడ నిరాశ ఎదురైంది.ఇప్పుడు బిఎస్పి టికెట్ మీద పోటీ చేస్తున్నే బిజెపి పార్టీతో కుమ్మకై రాజకీయలు చేస్తున్నాడు.హరికృష్ణ తను ప్రభుత్వ ఉద్యోగిగా కళాశాలలో పనిచేసిన సమయంలో తను చదువు చెప్పాల్సిన కాలేజీ పిల్లలను గాలికి వదిలేసి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయడు.ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల తీయడం పైననే పెట్టి తద్వారా కోట్ల రూపాయలు దండుకొని ఇప్పుడు వారు ఎమ్మెల్సీ ఎలక్షన్ లోకి పోటీ చేయడాన్ని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ప్రసన్న హరికృష్ణ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని ఇప్పుడు ఎమ్మెల్సీ గా పోటీ చేస్తూ కేవలం డబ్బులు సంపదనే లక్ష్యంగా అతను రాజకీయాలకు వచ్చారని అన్నారు.హరికృష్ణను నమ్మడానికి బిసిలు అమాయకులు కదాని,అతడు ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదు.కనీసం తెలంగాణ ఉద్యమంలో కూడ జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భాలు లేవు.అలాగే పేద విద్యార్థుల కోసం వారు చేసిన కృషి కూడ ఏమీ లేదు.ఎందుకు హరికృష్ణకు ఓట్లేసి గెలిపించాలి.తను స్వయంగా నాకు ఓట్లు వెయ్యాలి టీచర్ ఓటు మాత్రం బిజెపి అభ్యర్థికి వెయ్యాలని తన అనుచరుల ద్వారా ప్రచారం చేస్తున్నారు.ప్రసన్న హరికృష్ణ కోచింగ్ ఇవ్వడం ద్వారా ముప్పై వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పటానికి సిగ్గు ఉండాలని.ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలందరూ చాలా అప్రమత్తంగా ఉండి బీసీలలో చీలిక తెచ్చే కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతున్నాను అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్,రారోజుల శివ కుమార్,నార్ల అశోక్,పరునంది సంపత్,గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల కోసం ఆటోయూనియన్ ఆధ్వర్యం లో చలివేంద్రం ఏర్పాటు..



**అక్షరవిజేత మామడ:**

వేసవి కాలం రోజురోజుకి పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా శనివారం మామడ మండలకేంద్రంలో ని బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం మామడ ఆటో యూనియన్ ఆధ్వర్యాన చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించారు. అనంతరం మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం లాగే ఈ సారికుడా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ హాఫీజ్ తెలిపారు. బాటసారులు, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రహీం, మొహమ్మద్ యూసుఫ్, జమీల్, ముక్తియార్, అమీర్, జాఫరుల్లాఖాన్,అద్నాన్, ప్రభాకర్,భూమేష్, హాఫీస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించి ఉపాధులు పెంచాలి

**అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్**



**అక్షర విజేత సిద్ధిపేట**

స్వయం సహాయక సంఘ సభ్యులందరికి నిర్దేశించిన బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించి ఉపాధులు పెంచాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.

శనివారము సిద్ధిపేట కలెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సెర్ప్ మరియు మెప్మా ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను, ఇందిరా మహిళా శక్తి-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను, పాడి పశువుల కొనుగోలు యూనిట్స్ ను, కూడా యునిఫారం స్టిచింగ్ పై మండల స్థాయి ఎ.పి.యం, సి.సి లను రివ్యూ చేయడం జరిగింది.2024-25 ఆర్థిక సం,, లో రూ,, 895.61 కోట్ల యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను అందించవలసి ఉండగా రూ,, 831.98 కోట్ల రుణాలను అందించడం జరిగింది.

మిగిలిన రూ,, 63.62 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలను మార్చ్,7 లోపు తీసుకోవాలని అలాగే యన్.పి.ఎ ఉన్న యస్.హెచ్.జి లకు యం.సి.పి లు చేయకూడదని తెలుపడం జరిగింది మరియు టి.జి.బి బ్యాంకు పరిధిలో చాలా కాలంగా యం.సి.పి లు పెండింగ్ ఉన్నందున సత్వర చర్యలు తీసుకోవలసినదిగా యల్.డి.యం కి సూచించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో ప్రత్యేక చొరవ చూపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని, పాడి పశువుల యూనిట్ ల గ్రౌన్డింగ్ ను వచ్చే సమీక్ష సమావేశము లోపు పూర్తి చేయాలని ఎ.పి.యం మరియు స్త్రీ నిధి స్టాఫ్ ను ఆదేశించడం జరిగింది.

డి. ఆర్. డి. ఓ జయదేవ్ ఆర్య సబ్‌మిట్ చేసిన ప్రతి యం.సి.పి సాంక్షన్ జరిగేల చూడాలని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు యునిఫార్మ్ సకాలములో అందించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి స్వయం సహాయక సంఘాలు మంచి పేరును పొందాయని, అదే స్పూర్తితో ఈ సంవత్సరం కూడా సకాలములో విద్యార్థులకు స్కూల్ యునిఫార్మ్ స్టిచింగ్ చేసిన అందించడానికి తరగతుల వారిగా కొలతలు తీసుకొని రిపోర్ట్ అందిచాలని తెలిపినారు.ఈ కార్యక్రమములో యల్.డి.యం హరి బాబు, పి.డి-డి.యం.సి కె,హనుమంత రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ టి.మధుసూదన్, డి.పి.యమ్స్, ఎ.పి.యమ్స్, సి.సి లు, టి.యం.సి లు తదితరులు పాల్గొన్నారు.



# పతకాల పంట పండించిన క్రీడాకారులు

**క్రీడాకారులను సన్మానించిన మాజీ ఎఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్ :**

గత వారం రోజుల క్రితం హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన 8 వ రాష్ట్ర టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ క్రీడాకారులు ఎనిమిది పతకాలు గెలిచారు. గెలిచిన క్రీడాకారులు గజ్వేల్ వాసులని సన్నిహితుల ద్వారా తెలవడంతో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, నాచారం మాజీ డైరెక్టర్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోచ్ స్వామిని విద్యార్థులను వంటేరు ప్రతాప్ రెడ్డి అభినందించారు. గజ్వేల్ క్రీడాకారులే ఈ ఛాంపియన్షిప్ లో ఒకటి గోల్డ్ మెడల్, ఒకటి సిల్వర్ మెడల్,ఎనిమిది బ్రోంజ్ మెడల్ సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వంటేరు ప్రతాప్ రెడ్డి టైక్వాండో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, నాచారం గుట్ట మాజీ డైరెక్టర్ చంద్రారెడ్డి,కోచ్ స్వామి తో మాట్లాడుతూ టైక్వాండో సంస్థకు క్రీడాకారులకు సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. విద్యార్థులు బాల్య దశ నుండే క్రీడలు అలవాటు చేసుకోవాలనీ క్రమం తప్పకుండా సాధన చేస్తే విజయం తప్పక వస్తుందని అన్నారు. ఇలాగే సాధన చేస్తూ ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. టైక్వాండో ద్వారా ఆరోగ్యం తో పాటు విద్య ఉద్యోగ రంగాలలో అవకాశాలను పొందేందుకు అవకాశాలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం టెంపుల్ మాజీ డైరెక్టర్ చంద్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ కుంట సత్యం,ఉపాధ్యక్షులు పోయిల ఆంజనేయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి...అన్వేష్ రెడ్డి




**అక్షరవిజేత మామడ:**

మండలం పొన్కల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల భాగంలో.... తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి పట్టభద్రులను కలిసి ఉమ్మడి మెదక్,ఆదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే యాభై ఐదువేల ఉద్యోగాలు, ఉద్యోగాలకు నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వడం, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని, నిరుద్యోగు లకు త్వరలోనే శుభవార్త వింటారని,అన్వేష్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఏఎంసీ చైర్మన్ లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీలు రఫీ, సంతోష్, కాలగిరి గంగారెడ్డి, లింగారెడ్డి శేఖర్, లింగన్న, బాపయ్య, పడాల శ్రీనివాస్, వకీల్, తిరుమల్, కరుణాకర్ రెడ్డి, భోజన్న, నర్సారెడ్డి, బెజ్జంకి రాజు, సాయి కిరణ్, చింటూ, భీమ్ సేన్, గంగన్న, సుదర్శన్, మధుకర్, చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ



**అక్షర విజేత నారాయణపేట/ధన్వాడ**

ధన్వాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల.ఎఫ్ఎల్ఎన్.ధన్వాడ.కాంప్లెక్స్.సమావేశంలో పాల్గన్న రాకాసుల గుట్ట ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మరియు తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనపటి మల్లిఖార్జున్ ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలకు రూ.లు. 20000/- విలువైన ప్రింటర్ మరియు పేపర్ బండిల్స్ ను పాఠశాల హెడ్మాస్టర్ నరసింహ చారి వితరణ చేయడం జరిగింది.ఈవితరణ.కార్యక్రమంలో.మండల.విద్యాధికారిణి.గాయత్రి ,పాఠశాలప్రధానోపాధ్యాయులు.కొండాపూర్.కాంప్లెక్స్.జిహెచ్ఎం శంకరయ్య, తపస్ దన్వాడ మండల అధ్యక్షులు సురేష్ బాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ది ఇంగ్లీష్ స్కాలర్ స్కూల్ సైన్స్ ఫెయిర్‌లో బీఆర్ఎస్ నేత శంబిపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, దుండిగల్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో ది ఇంగ్లిష్ స్కాలర్ స్కూల్ యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు ఆకుల బాబు మరియు స్థానిక నాయకులు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2024-25 విజయవంతంగా నిర్వహించాలి



## జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్



**అక్షర విజేత సిద్దిపేట**

యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన కలెక్టరేట్లో జరిగింది.ఈ సమావేశంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ఉత్సవాల్లో ఆరు భాగాలపై దృష్టి సారించి, కార్యా చరణ అంశాల్లో భాగంగాజిల్లా విద్యా శాఖ అధికారి మరియు ఇతర అధికారుల సమన్వయంతో పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంబంధిత సంస్థలతో సమన్వయం చేస్తూ, సైన్స్ మేళా ప్రదర్శన వ్యక్తిగత మరియు బృందాలు వారిగా సహా ప్రతి కార్యక్రమాల పర్యవేక్షణ కొరకు కమిటీలు ఏర్పాటు చేయమని ఆదేశాలు జారి చేసినారు.

ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళశాలల్లోనీ ప్రిన్సిపాల్స్, ఎన్ ఎస్ ఎస్. పి ఓ లు, ఎన్ సి సి. ఎన్ సి సి. ఎ ఎన్ ఓ లతో మరియు పాఠశాలలు,కళాశాలలు మరియు ఇతర సంస్థలతో సమన్వయం చేయడం ద్వారా యువ ఉత్సవ్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సైన్స్ మేళా ప్రదర్శన వ్యక్తిగత %ఁ% గ్రూప్ - వివిధ రంగాలలో వినూత్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి.యంగ్ రైటర్స్ కాంటెస్ట్: ఇచ్చిన అంశంపై రచనల పోటీ.యంగ్ ఆర్టిస్ట్స్ కాంటెస్ట్: పెయింటింగ్ పోటీ వివిధ శైలులు.ఫోటోగ్రఫీ పోటీ %ఁ% వర్క్‌షాప్: ఫోటోగ్రఫీ పద్ధతులపై వర్క్‌షాప్ తర్వాత నేపథ్య ఫోటో సమర్పణ.

ఉపన్యాస పోటీ సంబంధిత అంశాలపై ప్రసంగాలు.జిల్లా సాంస్కృతిక ఉత్సవం గ్రూప్ ఈవెంట్‌లు: స్థానిక కళ మరియు సంస్కృతిని ప్రదర్శించడం జరుగును అని తెలిపారు.జిల్లా స్థాయి యువ ఉత్సవాల్లో ఆరు కార్యక్రమాలకు అర్హత 15-29 సంవత్సరాలు 30 సెప్టెంబర్ 2024 నాటికి కల్గిన యువతి యువకులు వారి రిజిస్ట్రేశన్ చేసుకుని పాల్గొన వల్సింధిగా తెలిపారు.మరియు ఈ నెల 25 వ తేదీ న విపంచి కలానిలయంలో జరిగే యువ ఉత్సవ్ పోస్టర్ ని విడుదల చేసారు.ఈ సమావేశంలో యువజన ఉత్సవాల కమిటి సభ్యులు జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి,జిల్లా విద్యా శాఖ అధికారి %ఁ%డీ.వై.ఎస్.ఓ శ్రీనివాస్ రెడ్డి, డీ.పి.ఆర్.ఓ రవికుమార్,ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, మహిళా ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్,డీఐఈ ఓసూపరింటెండెంట్ మూర్తి, ఎన్.వై.కే కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ఎ.ఎమ్ ఓ అధికారి బేతి భాస్కర్, యెన్.ఎస్.ఎస్ అధికారులు డా.సువర్ణదేవి, డా.ఎమ్.శ్రద్ధనందం, డా.స్రవంతి, రాంచంద్రం,మొదలైనవారు హజరైనరు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో మాస్టరింగ్ ది ఆర్ట్ ఆఫ్ కమ్యూనికేషన్ పై వర్క్‌షాప్






**అక్షర విజేత గజ్వేల్:**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ మాస్టరింగ్ ది ఆర్ట్ ఆఫ్ కమ్యూనికేషన్ పై వర్క్‌షాప్ నిర్వహించింది.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్,చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అనితా అబ్రహం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడం మన అస్తిత్వాలు,సంస్కృతులను రూపుమాపడంలో మాతృభాషల ప్రాముఖ్యతను తెలియజేస్తోందని,భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని పెంపొందించడంలో భాషల శక్తికి ఈ రోజు నిదర్శనమని పునరుద్ఘాటించారు.ఇంగ్లిష్ విభాగాధిపతి కె.కమలా క్రిస్టియానా మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడంతోపాటు, అంతరించిపోతున్న భాషలను రక్షించడంతోపాటు సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడం విద్యావేత్తల బాధ్యతను ఈ వేడుక గుర్తుచేస్తోందని అన్నారు.పోస్టర్ మేకింగ్,ప్రెజెంటేషన్స్,లాంగ్వేజ్ ట్రీ వంటి వాటితో ఈ కార్యక్రమం ముస్తాబవుతుందని ఆమె తెలిపారు.యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని న్యూజెర్సీకి చెందిన రిసోర్స్ పర్సన్ ఎమ్.యస్ ఆరాధనా జార్జ్,సీనియర్ గ్లోబల్ మార్కెటింగ్ మేనేజర్,మాస్టర్ ది ఆర్ట్ ఆఫ్ కమ్యూనికేషన్ స్పీక్ సో పీపుల్ లిసన్,(మీరు కమ్యూనికేట్ చేసే విధానాన్ని మార్చడానికి ఎందుకు శక్తిని అన్‌లాక్ చేయండి.)అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు.మాస్టరింగ్ ఆఫ్ కమ్యూనికేషన్ వ్యక్తిని స్పష్టంగా,ఒప్పించే విధంగా మరియు చిరస్మరణీయంగా కమ్యూనికేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని ఆమె వివరించారు.కమ్యూనికేషన్ మార్గంలో విప్లవాత్మక మార్పులు చేసే గోల్డెన్ సర్కిల్ కాన్సెప్ట్‌తో అన్‌లాకింగ్ ది పవర్ వై అని ఆమె చెప్పారు.ఆమె వివిధ సర్కిల్‌ల ఫ్రేమ్ వర్క్‌లను వివరించింది,ఎందుకు అంతర్గత వృత్తం,ఎలా మధ్య వృత్తం,మరియు బయటి వృత్తం ఏమిటి.రిసోర్స్ పర్సన్ జీవితంలో గోల్డెన్ సర్కిల్‌లను చేర్చుకోవడం,వ్యక్తుల మధ్య విశ్వాసం,విశ్వాసం మరియు ప్రేరణను పెంపొందించడం గురించి వివరించారు.తరువాత ఆమె ఈ అంశంపై విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించారు.విద్యార్థుల ప్రతి సానుకూల స్పందనకు ఆమె చాక్లెట్లు ఇచ్చింది,ఇది ఉత్సాహాన్ని పెంచింది,ఆత్మవిశ్వాసాన్ని పెంచింది మరియు విద్యార్థులు బృందాలుగా పనిచేయడం ప్రారంభించారు.చివరికి పర్యావరణం మరింత నేర్చుకునే,పరస్పర చర్చనీయాంశమైంది కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ శోభా రాణి, విద్యార్థులకు మరియు అధ్యాపకులకు క్విజ్,డిబేట్స్,రిడిల్స్ పూర్తి మరియు రిడిల్స్ పోటీలను నిర్వహించారు.వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీలత,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎంఎంలక్ష్మి,జయరాజు,జె.ఉమారాణి,డాక్టర్ సుజాత,అన్వర్,డాక్టర్ సునీత,స్వర్ణ,దేవదాస్,నరేష్,విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమ కో-కన్వీనర్ జెవిఆర్ అర్చన కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది.

# బండి సంజయ్‌పై ఎన్నికల ఉల్లంఘన కేసు నమోదు చేయాలి

- పట్టభద్రులను అవమానపరిచిన బండి సంజయ్
- సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు

**అక్షరవిజేత, కరీంనగర్:**




కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల వేళ వారి కార్యకర్తల ఎన్నికల సభలో బండి సంజయ్ కాంగ్రెస్ అభ్యర్థి ఒక్క ఓటుకు రూ 7000 పంచుతున్నారని పట్టభద్రులను అవమానపరిచే విధంగా మాట్లాడడం పట్ల సిపిఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర హెూం శాఖ మంత్రి స్థాయిలో ఉండి ప్రజలను పట్టభద్రులను తప్పుదారి పట్టిస్తున్న బండి సంజయ్ పై ఎన్నికల అధికారులు వెంటనే ఉల్లంఘన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు బిజెపి అభ్యర్థి ఓడిపోతాడనే భయంతో బండి సంజయ్ ఇలాంటి తప్పుడు వాక్యలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసి ఓట్లు రాబట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఓటు కోసం ఏంత కయినా దిగజారే తత్వం బిజెపి నాయకులకు ఉందని ఇది గతంలో చూసామని వారు అన్నారు పట్టభద్రులను అవమానపరిచే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి డబ్బులు పంచుతున్నారని తప్పుడు వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు వెంటనే బండి సంజయ్ తన మాటలను వెనుకకు తీసుకుని పట్టబద్రులకు క్షమాపణ చెప్పాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజులు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

# రంజాన్ పండుగకు ముందస్తు ఏర్పాట్లు





అక్షర విజేత సిద్ధిపేట

రంజాన్ నెల ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు చెయ్యాల్సిన ముందస్తు ఏర్పాట్ల గూర్చి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ మార్చి మొదటి వారం రంజాన్ మాసం ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అన్ని శాఖల అధికారులకు తెలిపారు.

మసీదు పరిసరాల్లో శానిటేషన్ పనులు చెయ్యాలని,సరిపడే విదంగ నీటిని సరఫరా చెయ్యాలని గ్రామాల్లో డిపిఓ, మునిసి పాలిటిల్లో మున్సిపల్ కమిషనర్ లు చూసుకోవాలి. ఈ మాసం మొత్తం ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ప్రార్థన సమయాల్లో కోతలు లేని విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ అధికారులకీ తెలిపారు. అందరికీ సదుపాయం కొరకు మున్సిపల్ పరిధిలో కిరాణా దుకాణాలు, క్లాత్ షోరూం రాత్రి వేళల్లో కొంత సమయాలలో తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకి తెలిపారు.

రంజన్ మాసంలో ముఖ్య దినాలలో మసీదుల్లో జనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది కావున .హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చెయ్యాలని డిఎం అండ్ ఎచ్ఓ కి తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు శాంతి భద్రతలకి భంగం కలగకుండా ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలాగే గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకి తెలిపారు.ముస్లిం కమిటీ పెద్దలు అధికారులు అందరూ సమన్వయం తో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశం లో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ,ఏసిపి లు మదు,పురుషోత్తం,సతీష్,డిపీఓ దేవకీ దేవీ, డిఎం %ఒ%ఎచ్ఓ పల్వన్ కుమార్, ఏఓ అబ్దుల్ రహమాన్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు,ముస్లిం కమిటీ ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో పైప్‌లైన్ పగిలి వంట గ్యాస్ లీక్



అక్షర విజేత, కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం కాలనీలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కన చెట్టును తొలగిస్తుండగా పైప్‌లైన్ పగిలి ఒక్కసారిగా వంట గ్యాస్ ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతోందనని స్థానికులంతా ఆందోళనకు గురయ్యారు.సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సమీపంలోని బాలానగర్-నర్సాపూర్ ప్రధాన రహదారి ముందు ఓ చెట్టు మొదలును తొలగించేందుకు తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన వంట గ్యాస్ పైపులైన్‌కు చిల్లుపడింది. పైప్ లైన్‌కు రంధ్రం పడటంతో పెద్ద ఎత్తున గ్యాస్ లీకై ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరుగుతుందోనని భయపడిపోయారు.వంట గ్యాస్ పైప్‌లైన్ పగిలిందన్న సమాచారం తెలియగానే భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్‌కు చెందిన ప్రతినిధులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు. వీలైనంత తక్కువ సమయంలోనే లీకేజీని అరికట్టారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే.. సూరారం కాలనీ పరిసర ప్రాంతాల్లో తరచూ భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ కంపెనీ నుంచి గ్యాస్ లీకవ్వడం పరిపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భంలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పుడు గుర్తింపు చిహ్నాలు పెడితే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని అంటున్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ పమేల సత్పతి



అక్షరవిజేత, కరీంనగర్:

ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిషత్ ఆడిటోరియంలో శనివారం ప్రిసైడింగ్ అధికారులకు రెండో దఫా శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ సీసీ కామెరా పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు కెమెరా పని తీరుని పిఓలు పరిశీంచాలని అన్నారు పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శకాలు పాటించాలని అన్నారు ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని ఫారం 16 పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు బ్యాలెట్ బాక్స్ లాకింగ్ సీలింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

- మసీదుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి
- దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలి
- పారిశుద్ధ్య నిర్వహణకు నోడల్ అధికారిని నియమించాలి
- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి



అక్షరవిజేత, కరీంనగర్:

వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మసీదులో టెంట్ల ఏర్పాటు తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు మసీదుల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు పారిశుద్ధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఆర్డిఓ మహేశ్వర్ మున్సిపల్ ట్రాఫిక్ పోలీస్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల సంసిద్ధతపై అవగాహనా కార్యక్రమ



అక్షర విజేత, బాల్కొండ

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలాంటి ఒత్తిడి చెందకుండా, ఉపాధ్యాయుల మార్గదర్శకాన్ని అనుసరించి, ధైర్యంగా పరీక్షలను ఎలా ఎదుర్కోవాలని పాఠశాల విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్.జే.డీ) సత్యనారాయణ రెడ్డి కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ-సాట్ ద్వారా విద్యార్థులు వీక్షించుటకు అన్నీ ఏర్పాట్లు చేసామని, అలాగే మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ విద్యార్థులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా టీ-సాట్ ఛానల్ ద్వారా విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా విద్యార్థులకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ఆర్.జే.డీ మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విషయ నిపుణులు ఆయా విషయాలలో సబ్జెక్టులలో మార్కులు ఎలా సాధించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పది సిలబస్ పూర్తయినందున ఇకపై సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆర్.జే.డీ సత్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ప్రిపరేటరీ పరీక్షలలో ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా, ఆనందంగా రాయాలని కోరారు. సెక్రటరీ సూచనలను ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలని, ఇది వారిని విజయపథంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. క్రమ శిక్షణతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సంబంధిత సబ్జెక్ట్ టీచర్స్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగతనం చేసే అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్ట్





అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేటలోని పలు ప్రాంతాలలో ఐదు మోటర్ సైకిల్ దొంగ తనం చేసిన నేరస్తుని అరెస్టు చేసిన సిద్ధిపేట టూ టౌన్ పోలీసులు సిద్ధిపేట ఏసీపీ మధు, కేసుల వివరాలు తెలియ పరుస్తూ నేరస్తుని వివరాలు ఆస సుదర్శన్ తండ్రి రాజ మల్లయ్య,వయస్సు 32 సంవత్సరాలు,గ్రామం రాజక్కపేట, మండలం దుబ్బాక. టెలికమ్ నగర్ కి చెందిన సన్నవల దయానందం చ్చినటువంటి ఫిర్యాదు మేరకు తన యొక్క బైక్ నంబర్ ఏపీ 36 ఏఎన్-6382 గల దానిని ఎవరో గుర్తు తెలియని వక్తి దొంగిలించిన విషయంలో కేసు నమోదు కాగా శనివారం రోజు అందాజ 11:30 గంటలకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ .ఉపేందర్ కి అందిన సమాచారం. మేరకు రాజీవ్ రహదారి లో డబల్ బెడ్ రూమ్లకు దగ్గరలో పై నిందితుడు ఫ్యాషన్ ప్రో బైక్ నెంబర్ ఏపీ 36 ఏఎన్ 6382 గల దానిపై వెళుతుండగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి.ఉపేందర్, సిబ్బంది కనకరాజు,.ప్రశాంత్ లతో కలిసి నిందితుడిని పట్టుకొని విచారించగా పై నేరస్థుడు పలు చోట్ల మోటార్ సైకిళ్ళు దొంగాతనాలు చేసినట్లు ఒప్పుకునాడు. అతని వద్ద నుండి 5 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ ల వివరాలు ఏపీ 36 ఏ ఎన్ 6382 టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించినాడు టీఎస్ 36 8291,,టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించినాడు ఏపీ 15 ఏ డబ్ల్యూ 6246, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించాడు.టీఎస్ 15 ఈకె 8966, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించాడు. టీఎస్ 09 ఈ ఎమ్ 8587, హైదరాబాద్ అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించాడు.పై నేరస్థుడు గతంలో కూడా సిద్ధిపేట వన్ టౌన్, టూ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి అట్టి కేసులలో జైలుకు వెళ్లి వచ్చినాడు పై నేరస్థున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్. కేసుల చేదనలో కీలక పాత్ర వహించిన సిబ్బంది కనకరాజు, ప్రశాంత్, సుధాకర్ రెడ్డి లను ఎసిపి అభినందించి నగదు రివార్డు అందజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

- జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం



అక్షర విజేత గజ్వేల్:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను పార్టీ సీనియర్ నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి పలువురు నాయకులు సిద్దిపేట జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులతో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని,ఇందుకు నాయకులు, కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ బాధ్యతలు చేపడుతున్నారని ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి, దేవేందర్ చౌదరి,అయిల మహేందర్,కొన్నె రాజశేఖర్ రెడ్డి, గుండారం నవీన్,నాగు ముదిరాజ్ పాల్గొన్నారు.

# అర్చరీ ఫెడరేషన్ మీటింగ్‌లో ఈగ సంజీవ రెడ్డి






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఢిల్లీలో జరుగుతున్నా అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సమావేశములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు అయిన ఈగ సంజీవరెడ్డి ఢిల్లీలో జరిగిన కార్యవర్గ సమావేశములో పాల్గొన్నారు. ఈ సమావేశములో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అర్చరీ ప్రధాన కార్యదర్శి, ఢిల్లీ బీజేపీ అధ్యక్షులు వీరేంద్ర సచ్ దేవ్, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి డాక్టర్ జయిరీస్ పాల్, సహా కార్యదర్శి గుంగన్ అబ్రోల్, తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ పలు రాష్ట్ర లా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమైనది

విద్యార్థులకునిరంతర కృషి తప్పని సరి.

అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి కేంద్రం లోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా కవి మరియు సామాజికవేత్త సామల కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని సూచించారు. ఆ తరువాత కళాశాల కరస్పాండెంట్ అమిరి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశార్థిక అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని దేశం లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం లో విద్యార్థులే కీలకమని, అందుకే తమకు ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ , డైరెక్టర్స్ పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న,జగన్,కృపాకర్, రాజేశం,మౌనిక,రేఖ,అనూష,సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పేదవాళ్లను కొట్టి బడ పరిశ్రమిక వేతలకు పెడుతున్న కేంద్రం




కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్. పేదవాళ్లను కొట్టి బడా పారిశ్రామికవేత్తలకు పెడుతున్న నరేంద్ర మోడీ

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

అక్షర విజేత మహేశ్వరం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ల కోసం తప్ప కార్మికులకు కష్టజీవులకు ఉపయోగపడే బడ్జెట్ కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, విమర్శ మహేశ్వరం మండలం తుక్కుగూడలో మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ వ్యవసాయ రంగానికి మొండి చేయి చూపిందని వృత్తిదారులను దళిత గిరిజన శ్రామిక వర్గానికి మొండి చేయి చూపిందని గతంలో ఏనాడూ లేని విధంగా కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన మండిపడ్డారు,

సిపిఐ 100 సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని ఈ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న ఏనాడు అధికారంలో లేకపోయినా పదవులు రాకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన ఎర్రజెండా వదలకుండా వందేళ్లుగా కష్టపడుతున్న కమ్యూనిస్టు యోధులకు నాయకులకు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘనంగా వారిని సన్మానం చేయాలని ఆయన కోరారు.దోపిడి వర్గాల కోటలను బద్దలు కొట్టే విధంగా కమ్యూనిస్టుల పోరాటాలు ఉండాలని కార్మిక రాజ్య స్థాపన కోసం ప్రతి కష్టజీవి ఎర్రజెండా చేతబట్టి పోరాటం నిర్వహించాలని ఆయన అన్నారు, ఎర్రజెండా లేకపోతే దోపిడిదారులు దగా కోరులు కార్పొరేట్ సంస్థలు పేదలను మరింత పీడించి దోచుకునేవారని ఎర్రజెండా వచ్చిన తర్వాత దోపిడీ కొంత మేరకు అడ్డుకోగలిగామని అయినా వారి దోపిడీకి అంతే లేకుండా పోయిందని ఆయన అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో జిల్లాస్థాయి సెమినార్ మార్చి 11న నిర్వహిస్తున్నామని ఈ సెమినార్ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రముఖ జర్నలిస్టు విశ్లేషకుడు పాశం యాదగిరి, పాల్గొంటారని ఆయన తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, పాల్గొని మాట్లాడారు ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ బాలాపూర్ మండల కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ రెడ్డి , కందుకూరు మండల కె. రాజు.మండల నాయకులు దేవేందర్ గౌడ్ ,డి .బ్రహ్మచారి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు, దత్తు నాయక్ మహేశ్వరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి

# ‘ఆపద మిత్ర’ వాలంటీర్లకు ముగిసిన మొదటి విడత శిక్షణ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు అందిస్తున్న మొదటి విడత శిక్షణ శనివారం ముగిసింది. 300 మంది వాలంటీర్లను మూడు బ్యాచ్ లుగా విభజించి 19 రోజుల పాటు వివిధ శాఖల నిపుణులు, స్వచ్ఛంధ సంస్థల ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ప్రయోగాత్మక శిక్షణ అందించారు. మూడు బ్యాచ్ ల వాలంటీర్లు మొదటి దఫా శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. మరో రెండు దఫాలుగా వీరికి శిక్షణ అందించి, సుశిక్షితులైన సైనికుల వలే తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తొలి విడత శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆపదమిత్ర వాలంటీర్లకు త్వరలోనే గుర్తింపు కార్డు, సర్టిఫికెట్ లను అందజేస్తామని అన్నారు. మిగితా రెండు దఫాల శిక్షణ కూడా పూర్తి చేసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, సుమారు 10వేల రూపాయల విలువ చేసే విపత్తు నివారణ సహాయ ఉపకరణాలతో కూడిన కిట్ అందజేస్తారని తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి, అత్యవసర సమయాలలో ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీ.పీ.ఆర్ చేసే విధానం, తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో విజయవంతంగా మొదటి దఫా శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న



వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. కాగా, ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి సహకరించిన న్యాక్ అధికారులకు, శిక్షణ ఇచ్చిన సిబ్బందికి, ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టరేట్ సిబ్బందికి, తోడ్పాటును అందించిన అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం





## -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా మిర్చీకాంపౌండ్ లోని అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్ల సమావేశానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అసెంబ్లీ సభపక్ష నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతే ఓట్లు అడగాలని అన్నారు. నిరుద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని ఈ రోజు ఓట్లు అడగటానికి వస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు, హామీల పేరుతో తెలంగాణ సమాజాన్ని మోసం చేసి ఊసరవెల్లిల రంగులు మారుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రాడ్యుయేటర్లు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. రేవంత్ బిజెపికి సవాల్ విసిరేటప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్, రామగుండము ఎరువుల ఫ్యాక్టరీ, సమ్మక్క సరళమ్మ యూనివర్సిటీ, ఇందూర్ జిల్లాకు పసుపు బోర్డుతో పాటు మొన్న జరిగిన కేంద్ర బడ్జెట్ లో కూడా అన్ని రాష్ట్రాలతో సమానంగా కేంద్రం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రేవంత్ విసిరిన సవాల్ కి బిజెపి నాయకులం సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అవినీతి చిట్టా కూడా విప్పడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. నిరుద్యోగుల పక్షాన, టీచర్ల పక్షాన గోంతేత్తే సత్తా బిజెపికె ఉందని, మేధావులు, విద్యావంతులు,

డిగ్రీ పూర్తి చేసిన యువత ఆలోచన చేసి ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్క కొమురయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో సాయి స్నిగ్ధ రెడ్డి ప్రతిభ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ఇటీవల ఉప్పల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో నిజామాబాద్ నారాయణ హై స్కూల్ విద్యార్థిని సాయి స్నిగ్ధ రెడ్డి ప్రతిభ కనబరిచి 3వ బహుమతి గెలుపొందిది. విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న, జీఎం గోపాల్ రెడ్డి, డిజీఎం రమణ రెడ్డి, ఏజిఎం శివాజీ, డీన్ అరుణ్ రాజ్ విద్యార్థిని సన్మానించి అభినందించారు. తల్లిదండ్రులు నారాయణ స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం కేఎల్ఆర్



**బీజేపీ బిఆర్ఎస్‌లకు తెలంగాణలో మనుగడ లేదు**

**సిరిగిరిపురం గ్రామం నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు**

**అక్షర విజేత మహేశ్వరం**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మనుగడ లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,అన్నారు.మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి భారీగా కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేఎల్ఆర్.సామాజిక న్యాయం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తుందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని లక్ష్మారెడ్డి చెప్పారు.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ తిరుగు లేని శక్తిగా మారిందని కిచ్చెన్న గుర్తు చేశారు.బీఆర్ఎస్, బీజేపీకి నాయకత్వ లేమి ఉందన్నారు. ఎవరొచ్చినా పార్టీలోకి ఆహ్వానిస్తామని కేఎల్ఆర్ తెలిపారు.

భవిష్యత్ లో మరిన్ని చేరికలు ఉంటాయని కిచ్చెన్నగారు, చెప్పారు.

ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వెంకటేష్, పవన్, సురేష్, హరీష్, పరమేశ్, మల్లేష్, యాదయ్య, శ్రీశైలం, రఘుపతి, రాజు, ఇంద్రకంటి నరసింహ, రావుల సోమేష్, గండికోట శ్రీను, వెంకటేశ్, కొమురయ్య, పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి సిపిఐ మద్దతు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ప్రస్తుతం కొనసాగుతున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ–సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మరింత ప్రోత్సహించే విధంగా పట్టభద్రుల చేయూత అవసరమని అన్నారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ బలపరిచిన వి.నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులతో పాటు జిల్లాలోని పట్ట భద్రులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం నాయక్, సిపిఐ జిల్లా నాయకులు పి.నర్సింగరావులు పాల్గొన్నారు.

# మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా బీజేపీతోనే సాధ్యం



**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు ఆలోచించి ఓటెయ్యాలి.**

**-కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండలిలో ప్రశ్నించే సత్తా కేవలం బీ జే పీ కి మాత్రమే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. శాసనమండలిలో ప్రతిపక్ష హోదా లేకుండా మండలి ప్రాధాన్యతను తగ్గిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను నొక్కేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసి తెలంగాణ అభివృద్ధి దిశగా సాగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ జే పీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 400 రోజులైనా అమలు కావడం లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సబ్బండ వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని ఆయన అన్నారు. బిజెపితోనే తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నారని ఎన్నికలలో ఇచ్చిన ఎన్ని హామీలు అమలు చేశారని మీతో ఎందుకు చర్చకు రావాలని అన్నారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పటినుండి నిజామాబాద్ జిల్లాకి పసుపు బోర్డు డిమాండ్ ఉందని ప్రస్తుతం నరేంద్ర మోదీ,ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితోనే, పసుపు రైతులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డు కల సాకారం అయ్యిందన్నారు. రానున్న రోజులలో పసుపు బోర్డు ద్వారా రైతులకు మేలు జరిగే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదని బీసీ సామాజిక వర్గాలను అన్యాయం చేసే విధంగా ముస్లిం లను బిసిలలో చేర్చడం వ్యతిరేకిస్తున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి ముందడుగు వేస్తుందని అందుకోసమే రాష్ట్ర నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకు పరిమితమైందని ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రాలలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మేధావులు నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉద్యమకారులు, విద్యావంతులు ఏకమై బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నిర్మల్ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కోసం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం



## -మార్కెట్ యార్డ్‌ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం పసుపు రైతులకు మద్దతు ధర 12 వేలు ఫిబ్రవరి చివరి వరకు ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని, పసుపు బోర్డు కార్యాలయం ఎదుట పసుపు రైతులతో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ మేరకు శనివారం పసుపు రైతులతో కలిసి నిజామాబాద్ మార్కెట్ యార్డ్ ని సందర్శించారు. పసుపు రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్లో పసుపు బోర్డు బిల్లు పెట్టి పాస్ చేసినట్లయితే బయట దేశాల నుండి వచ్చే నాసిరకం పసుపు దిగుమతిని తగ్గించుకోవచ్చని అన్నారు. దానివల్ల ఇక్కడి రైతులకు ధర పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఇక్కడ పసుపు పరిశ్రమలు పెట్టవచ్చని, పసుపుకు రేటు వచ్చే ఆస్కారం ఉంటుందన్నారు. ఏదైనా ఒక సీజన్లో పంట కోల్పోయిన రైతులకు మద్దతుగా ఉండేందుకు 15 వేలు మద్దతు ధర ఇస్తే ఆ భయంతోనైనా వ్యాపారులు వీరిని కరెక్టుగా చూసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈరోజు మార్కెట్లో ఇవేమీ లేనందు వల్ల వ్యాపారులు అంత సిండికేట్ అయ్యారని మొత్తానికి మొత్తం ధర తగ్గించేస్తున్నారని, ఇక్కడికి వచ్చిన రైతు మూడు నాలుగు రోజులు వేచి ఉన్నప్పటికీ కూడా ఈ పసుపు ప్రత్యేకత ఏంటి బిల్లు ఏంటి అనే దానిపై స్పష్టత లేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. తప్పని సరి పరిస్థితుల్లో రైతు తెచ్చిన పసుపును తిరిగి తీసుకు వెళ్ళలేని పరిస్థితుల్లో తక్కువ ధరకి అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పద్ధతి రైతులను బ్లాక్మెయిల్ చేసే విధంగా ఉందన్నారు. ఏ వెరైటీ పసుపైన ఎంత మంచి పసుపైన దాని ధరను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితి నెలకొంది అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పసుపు రైతులకు క్వింటాల్ కు 12 వేల రూపాయల మద్దతు ధర ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, పసుపు ఎంత తక్కువకు అమ్ముడు పోయిన మిగతా బోనస్ రైతుకు అందజేస్తామని గొప్పలు చెప్పారని, ఈరోజు మార్కెట్ యార్డ్ లో చూస్తే రైతులకు క్వింటాల్ కు రూ.8000, 9000 వరకు పసుపు అమ్ముడుపోయిందని మిగతా బోనస్ డబ్బులను రైతులకు ప్రభుత్వం అందజేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. దీనస్థితిలో ఉన్న పసుపు రైతులకు బోనస్ డబ్బులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వ్యాపారులందరూ సిండికేట్ అయి రైతులను అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వం దిగివచ్చి పసుపు రైతులకు మద్దతు ధర ప్రకటించకపోతే నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ని ముట్టడిస్తామని దీనికి రైతులందరూ సన్నద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఏ విధంగా అయితే తల్లి తన బిడ్డను తొమ్మిది నెలలు కడుపులో మోస్తుందో అదే విధంగా రైతులు ఎంతో కష్టపడి తొమ్మిది నెలలు పసుపును పండించడానికి ఎన్నో కష్టాలు పడుతారని. ప్రభుత్వానికి పసుపు రైతుల పట్ల కనికరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సి అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి! బిజెపి మండల అధ్యక్షులు పెద్దపులి రవి!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్. బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి అంజి రెడ్డి నీ మల్క కొమరయ్య ను మద్దతుగా శివ్వంపేట మండలం లోని చెన్నాపూర్ , పెద్ద గోట్టిముక్ల గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, జిల్లా యస్.సి సెల్ అధ్యక్షుడు బిక్షపతి,సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ కుమార్, శివ్వంపేట బిజెవైయం అధ్యక్షులు బల్కంపేట భాస్కర్ శేఖర్ బాల మల్లేశా మాదురబోయిన మల్లేషా తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.






# జర్నలిస్టుల నిరసన ను విజయవంతం చేయండి

- జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు



అక్షరవిజేత, కరీంనగర్:

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కుడితాడి బాపూరావు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు దాంట్లో భాగంగా ఈ నెల 24వ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు హెల్త్ కార్డులు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలన్నారు దాడుల నివారణకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం మహిళ జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించాలన్నారు అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించి అందులో నిర్మాణాల కోసం అనుమతులు ఇవ్వాలన్నారు హుజురాబాద్ లో ఇచ్చిన స్థలాల పై వేసిన కోర్టు కేసును ఉపసంహరింపజేసి ఇళ్ళ నిర్మాణానికి అనుమతి పత్రాలను అందించాలన్నారు పలు సమస్యలపై చేపట్టే నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# తరంగ్ 2025 ఆన్యువల్ డే సంబరాలు

## విద్యార్థులకు విద్యతో పాటు బంగారు భవిష్యత్తు ఇవ్వడమే మా స్కూల్ లక్ష్యం

## విద్యతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు నేర్పించడమే ధ్యేయం మాస్టర్ మైండ్ స్కూల్








అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ తరంగ్ 2025 అన్యువల్ డే వేడుకలను ఎస్ పి ఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది వివరాల్లోకెళితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం

బడంగ్పేట్ మల్లాపూర్ గ్రామంలోని ఎస్ పి ఆర్ గార్డెన్ లో తరంగ్ 2025 ద మల్లాపూర్ మాస్టర్ మైండ్ స్కూల్ లో అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి, ద మాస్టర్ మైండ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ రాజు సంఘాన్ని, డైరెక్టర్స్ కోలన్ తిరుమల్ రెడ్డి, రామకృష్ణ యాదవ్, ప్రిన్సిపల్ పాఠశాల యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఆటపాటలతో ఆలోచించిన విద్యార్థులకు అకాడమీ మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘనంగా షీల్డ్ తో సత్కరించడం జరిగింది .

# అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో విద్య! చండి అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే పరిశీలించిన సూపర్వైజర్ సంతోష!!



అక్షర విజేత ,శివంపేట.

అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తామని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండలంలోని చండి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్... లబ్ధిదారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## కరీంనగర్‌లో కొనసాగుతున్న బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- ఉదయం వాకర్స్‌ను కలిసి ఓట్లను అభ్యర్థించిన నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు
- భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజి రెడ్డి, మల్క కొమురయ్యలను ఓటు వేసి గెలిపించాలని కోరిన సునీల్ రావు



**అక్షరవిజేత, కరీంనగర్:**

బీజేపి పార్టీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు అనువుగా సంక్షేమ పథకాలు పిఎం కిసాన్ పేరుతో ఎకరాకు 10 వేలు అందించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం స్మార్ట్ స్కేల్ ఇండ్రస్టీలకు రుణ సదుపాయం కల్పించి నిరుద్యోగులు తన సొంత కాళ్ళపై నిలబడేలా నరేంద్ర మోడీ ఆదుకోవడం జరిగిందని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు ఉపాధ్యాయుల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లో శనివారం రోజు నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు బీజేపీ పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు ఉదయం నగరంలోని పలు వాకింగ్ మైదానాలను సందర్శించి వాకర్లను స్వయంగా కలిసి ప్రచారం చేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల్లో వివిధ రంగాల్లో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వాకర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.

## నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నారాయణ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థిని విద్యార్థులకు అబాకస్ జోనల్ లెవల్ పోటీలను నిర్మల్ బ్రాంచ్ లో ఈనెల 20న ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో నిజామాబాద్, ఆర్మూర్, నిర్మల్, భైంసా, ఆదిలాబాద్ బ్రాంచ్ నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణా రెడ్డి, ఏజీఎం శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజిఎం శివాజీ మాట్లాడుతూ త్వరిత గణిత సాధనలో అబాకాస్ ఎంతో ఉపయోగపడుతుందని నారాయణ విద్యాసంస్థలు పిల్లలకు ఉచితంగా అబాకస్ నేర్పిస్తూ, విద్యార్థుల మేధశక్తిని ఉత్తేజితం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘన విజయం సాధించిన 15 మంది నిజామాబాద్ విద్యార్థులను ఏజీఎం శివాజీ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్.సి.ఓ అజీమా, ప్రిన్సిపల్ జ్యోత్స్న వి.పి అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయండి

- బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం



**అక్షరవిజేత, మానకొండూర్:**

ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ యాటకారి సాయన్న గెలుపు కు కృషి చేయాలని కార్యకర్తల సమావేశం లో బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపు ఇచ్చారు ఒక వైపు విద్యను వ్యాపారంగా అంగడి సరుకు గా మార్చిన నాయకులు మరో వైపు విద్య దానం చేసిన విద్యావంతులు ఈ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు డాక్టర్ ప్రసన్న హరికృష్ణ యాటకారి సాయన్న లను గెలిపించాలని వారి గెలుపు కోసం పని చేయాలని కోరారు ఈ సమావేశం లో జిల్లా ఇంచార్జ్ లు మంద బాలయ్య కళ్లేపల్లి రాజేందర్ జిల్లా కార్యదర్శి మాతంగి మల్లయ్య అసెంబ్లీ ఇంచార్జ్ నిషాని రాజమల్లు అసెంబ్లీ అధ్యక్షులు మాతంగి తిరుపతి అన్ని మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఇన్ని రోజులు జీవన్ రెడ్డి పట్టభద్రుల గొంతుకై పోరాడటం జరిగిందని, ఇప్పుడు ఆ స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున విద్యావంతుడైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు నరేందర్ రెడ్డిని నిలబెట్టడం జరిగిందన్నారు. పట్టభద్రులు ఆలోచించి నరేందర్ రెడ్డిని గెలిపించే విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డి గెలుపుకు సహకరించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, రైతు సంక్షేమం కొరకు 22వేల కోట్లు వేచించి రుణమాఫీ చేసిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని దుయ్యబట్టారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం టాక్స్ లు పెంచుతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని, 65 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన ప్రాజెక్టులు గాని ఒక్క ప్రాజెక్టు కట్టలేదని, గత 10 స్టార్లలో బీజేపీ, బీఆర్ఎస్ చేసింది ఏమి లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా చదువుకునే విద్యార్థులకు టెక్నికల్ విషయాలు తెలవాలని మహీంద్రా కంపెనీతో కలిసి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ రెండు కలిసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని, అందులో భాగంగానే బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి బీజేపీ నాయకులైనా బండి సంజయ్, కిషన్ రెడ్డికి 30 కోట్లు ఇచ్చి టికెట్టు కొనుక్కున్నానని, కేటీఆర్ హరీష్ రావు మద్దతు పూర్తిగా తనకు ఉందని బిజెపి కార్యకర్తలు ఎవరు పని చేయకపోయినా ఓటుకు 2000 ఇచ్చి అయినా సరే గెలుస్తానని ఒక సందర్భంలో చెప్పడం జరిగిందని ఇది ఎంతవరకు నిజమో బిజెపి నాయకులు బండి సంజయ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక చేతులు ఎత్తేసింది అని బిఆర్ఎస్ మద్దతు తనకు పూర్తిగా ఉందని అంజిరెడ్డి చెప్పుకుంటున్నాడని, రెండు కలిసి కుమ్మక్కై ప్రజలను మోసం చేస్తున్నాయని భూపతిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ ముఖం చూసి ఓట్లు వేయమని అడుగుతున్నాడు కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయమని వ్యక్తిగతంగా నరేందర్ రెడ్డి విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు అందించిన నాణ్యమైన విద్యను చూసి ఓట్లు వేయమని అడుగుతున్నామని ఆయన అన్నారు. కావున పట్టభద్రులు ఆలోచించి ఎంతోమందికి విద్యను అందిస్తున్న విద్యావంతులైన నరేందర్ రెడ్డికి బ్యాలెట్ లో రెండవ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, పిసిసి స్పోక్స్ పర్సన్ ఏబీ శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు వేణురాజ్, కార్పొరేటర్ రోహిత్, చింటూ, హరీష్, ఇర్ఫాన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పౌడర్ పాలు వికటించి కవల పిల్లల మృతి







**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని గొల్లెపల్లి గ్రామంలో మర్రి అశోక్ లాస్య దంపతుల కు నాలుగు నెలల క్రితం రెండో సంతానంలో కవల పిల్లలు పాపా బాబు జన్మించారు. గణపురం మండల కేంద్రంలోని మెడికల్ షాపులో పాల పౌడర్ తీసుకురాగా దానిని శనివారం ఉదయం 8 గంటలకు ఒకసారి 10 గంటలకు ఒకసారి పిల్లలకు తాగించి పడుకోబెట్టింది. తరువాత 12 గంటల సమయంలో పిల్లల్లో కదలిక లేకపోవడంతో అనుమానం వచ్చి చూడగా ముక్కులోంచి పాలు కారుతూ కనిపించింది. దీంతో హుటాహుటిన స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకుపోగా పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. భూపాల్ పల్లి జిల్లాలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పౌడర్ పాలు తాగడం వల్లే పిల్లలు మృతి చెందినట్లు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న బిడ్డలు కనుల ముందే విగాత జీవులుగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టేట్ లెవెల్ మోటివేషనల్ స్పీకర్ చే కార్యక్రమం






**అక్షర విజేత, గణపురం:**

గణపురంమండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టేట్ లెవెల్ మోటివేషనల్ స్పీకర్ గాజుల సునీల్ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల్లో అనుసరించవలసిన మార్గదర్శకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి విశ్రాంత ఉపాధ్యాయుల సంఘంఅధ్యక్షుడు బోనాల రాజమౌళి పాల్గొని ఈ కార్యక్రమంలో విద్యార్థులు పరీక్షలలో అనుసరించవలసిన మెళుకువలు, సలహాలు అందించారు. అదేవిధంగా గణపురం జెడ్ పి హెచ్ ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు భరత్, టీచర్లుసురేష్,రజిత ,మంజుల ,రాజు, నలంద స్కూల్ టీచర్ సదానందం విద్యార్థులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com